GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in


# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 319 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 27-2025 | పేజీలు : 3

## వైఎస్సార్ జిల్లా పేరు మార్పు




**టీ మీడియా, మే 26,అమరావతి:**

వైఎస్సార్ జిల్లా పేరును మారుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. వైఎస్సార్ కడప జిల్లా పేరును కడప జిల్లాగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం జీఓలో పేర్కొంది. వైఎస్సార్ జిల్లాకు కడప పేరును కలపాలని గతంలోనే రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. కాగా 2010లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కడప జిల్లాకు వైఎస్సార్ కడప జిల్లాగా పేరు పెట్టిన విషయం తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు మీద ఆయన సొంత జిల్లాకు పేరు పెట్టారు. కానీ, ఇప్పుడు ఆ పేరును తొలగిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# పీసీసీ పదవుల్లో కదలిక

## త్వరలోనే కార్యవర్గాన్ని ప్రకటించనున్న హైకమాండ్

### మంత్రివర్గ విస్తరణపై దృష్టి

**టీ మీడియా, మే 26, ఢిల్లీ బ్యూరో :**

రాష్ట్రంలో పీసీసీ కార్యవర్గానికి త్వరలోనే పార్టీ అధిష్ఠానం తుదిరూపు ఇవ్వనున్నట్లుగా తెలుస్తోంది. వీలైనంత తొందరగా అధిష్ఠానం జాబితాను ప్రకటించనున్నట్లు సమాచారం. పీసీసీ కార్యవర్గంతో పాటు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్తో సీఎం రేవంత్రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆదివారం రాత్రి చర్చలు జరిపారు. కార్యవర్గం ఖరారులో ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిందని వారు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. మంత్రివర్గ విస్తరణ, పార్టీ పదవులు ఆశిస్తున్న ముఖ్య నేతల గురించి చర్చించినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. మంత్రివర్గ విస్తరణ చేపడితే ఏయే సామాజిక వర్గాలకు పదవులు ఇవ్వాలనే అంశాన్ని సీఎం అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు.మంత్రివర్గ విస్తరణపై పార్టీ అధిష్ఠానం దృష్టి : రాష్ట్రంలో పీసీసీ కార్యవర్గం సహా మంత్రివర్గ విస్తరణపై పార్టీ అధిష్ఠానం దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. కార్యవర్గంలో తొలుత కార్యనిర్వహక అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను మాత్రమే ప్రకటించే అవకాశాలున్నాయి. ఈ పదవులకు పోటీ ఎక్కువగా ఉంది. కార్యనిర్వహక అధ్యక్షులుగా నలుగురు లేదా ఐదుగురికి అవకాశమివ్వాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం. వీరిలో ఒక ఎమ్మెల్యే, ఒక ఎంపీ ఉండవచ్చని తెలుస్తోంది. ఓసీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు



కిరణ్ కుమార్ రెడ్డి ఈ పదవిని ఆశిస్తున్నట్లు సమాచారం. మంత్రి పదవులకు ఎక్కువ మంది పోటీపడుతుండటంతో అందులో సర్దుబాటు చేయలేని ఎమ్మెల్యేలకు కార్యనిర్వహక అధ్యక్ష పదవి ఇవ్వడంపై చర్చలు సాగుతున్నాయి. జిల్లాల వారీగా 2017 నుంచి కాంగ్రెస్లో ఉంటూ, పార్టీ కోసం పని చేసిన ముఖ్యనేతల పేర్లు, వారి వివరాలను ఇప్పటికే ఏఐసీసీ సేకరించింది. జిల్లా ఇన్ఛార్జి మంత్రుల అభిప్రాయాలను సైతం తీసుకుంది. ఎవరికి ఏ పదవి ఇవ్వాలనే అంశంపై అధిష్ఠానానికి ఇప్పటికే స్పష్టత ఉందని సీనియర్ నేతలు తెలిపారు. ఒక్కో పదవికి ముగ్గురి పేర్లను పీసీసీ ప్రతిపాదించినట్లు సమాచారం. ఏ ఒక్క సామాజికవర్గానికి రెండు పదవులు ఇవ్వకూడదనే విధానం అనుసరించనున్నారు.

**సామాజిక వర్గాల సమీకరణాలు**

మంత్రి పదవులకు ఒకే సామాజికవర్గానికి చెందిన పలువురు పోటీపడుతుండటంతో ఆ విషయంలో ఏం చేయాలనే దానిపై పార్టీ పరిశీలిస్తోంది. రాష్ట్రంలో మాదిగల జనాభా ఎక్కువగా ఉన్నా, పదవులు తక్కువగా వచ్చాయని మంత్రివర్గ విస్తరణలో తప్పనిసరిగా అవకాశం ఇవ్వాలని కోరుతూ ఆ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఇటీవల ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణను దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో అమలు చేస్తున్నందు వల్ల మాదిగలకు మంత్రి పదవులు దక్కాలని వారు విన్నవించినట్లు తెలుస్తోంది. ఎంపీ, ఎమ్మెల్సీ టికెట్ల కేటాయింపులో తమ వర్గానికి న్యాయం జరగలేదని, మంత్రివర్గ విస్తరణలోనైనా సర్దుబాటు చేయాలని కోరినట్లు తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణ చేపడితే బీసీ, ఎస్సీ, ఓసీ, మైనార్టీలకు ఒక్కో పదవి ఇచ్చే అవకాశాలను అధిష్ఠానం పరిశీలిస్తోంది. అయితే, ఒక సామాజికవర్గం నుంచే ఎక్కువ మంది పోటీపడుతుండటంతో వారిలో ఎవరికివ్వాలనే దానిపైనే చర్చలు సాగుతున్నట్లు పార్టీ వర్గాలు వివరించాయి.సీఎం రేవంత్ దిల్లీ పర్యటన : రెండు రోజుల పర్యటన నిమిత్తం దిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆదివారం రాత్రి 8 గంటలకు హైదరాబాద్ తిరిగి బయల్దేరాలి. కానీ కేసీ వేణుగోపాల్ అపాయింట్మెంట్ ఖరారవడంతో రాత్రి తొమ్మిదిన్నర గంటలకు బయలుదేరాలనుకున్నారు. సమావేశం ముగిసిన తర్వాత హైదరాబాద్ ప్రయాణాన్ని విరమించుకొని దిల్లీలోనే ఉండిపోయారు. సోమవారం వేణుగోపాల్తో మరోసారి సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ శాసనసభలో ఆమోదించిన బిల్లును కేంద్రానికి పంపిన నేపథ్యంలో, రాష్ట్రానికి చెందిన బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో సామాజిక న్యాయ సదస్సు నిర్వహించబోతున్నారు. ఇందులో ముఖ్యమంత్రి పాల్గొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.





## విద్యుత్ కార్మికులకు రూ.కోటి ప్రమాద బీమా

- దేశ చరిత్రలోనే తొలిసారి
- డిప్యూటీ సీఎం భట్టి!

**టీ మీడియా, మే 26, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలోని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికులు కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త బీమా పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ పథకం కింద, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ కార్మికుల కుటుంబాలకు రూ. 1 కోటి బీమా మొత్తం అందించబడుతుంది. ఈ క్రమంలోనే ఎన్పీడీసీఎల్లో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన జోగు నరేశ్ కుటుంబానికి ఈ పథకం కింద రూ. 1 కోటి చెక్కు అందజేయడంతో పాటు, ఆయన భార్యకు కారుణ్య నియామకం ఉత్తర్వులు జారీ చేశారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన కార్మికుడికి కోటి రూపాయల బీమా చెక్కు అందించడం దేశంలో ఇదే తొలిసారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే ఇందిరమ్మ రాజ్యంలోనే ఇలాంటి గొప్ప నిర్ణయాలు సాధ్యమవుతాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి బీమాను అందుబాటులోకి తీసుకురాలేదని తెలిపారు.ప్రమాదానికి గురైన కార్మికులకు, వారి కుటుంబాలకు అండగా ఉండేలా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనం అని ఆయన అన్నారు. ఈ పథకాన్ని తొలుత సింగరేణిలో ప్రవేశపెట్టి, తర్వాత విద్యుత్ సంస్థలకూ విస్తరించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కార్మికులకు రూ.కోటి బీమా ఎంతో భరోసానిస్తుందని ఆయన అన్నారు. ఇది కేవలం ఒక్క కుటుంబానికే కాదని.. మొత్తం విద్యుత్ శాఖ కార్మికుల ఉత్తేజమని డిప్యూటీ సీఎం భట్టి చెప్పుకొచ్చారు.



### కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడి

## దేశంలో 1000 దాటిన కరోనా కేసులు

**టీ మీడియా, మే 26, ఢిల్లీ బ్యూరో :**

దేశంలో కరోనా వైరస్ చాపకింద నీరులా వ్యాపిస్తోంది. హాంకాంగ్, సింగపూర్ తర్వాత భారత్?లోనూ కోవిడ్ సోకిన వారిన సంఖ్య వేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం దేశంలో వైరస్ సోకిన వారి సంఖ్య 1009కు చేరుకున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. కొత్తగా 752 కేసులు నమోదైనట్లు వెల్లడించింది. అలాగే, ప్రస్తుతం అత్యధికంగా కరోనా కేసులు ఉన్న రాష్ట్రాల్లో కేరళ మొదటి స్థానంలో ఉంది. కేరళలో యాక్టివ్ కేసుల సంఖ్య 430కి పెరిగాయి. గత 24 గంటల్లో కేరళలో 335 కొత్త కేసులు నమోదు కావడం ఆందోళన కలిగించే అంశం.దిల్లీలోనూ కరోనా వేగంగా వ్యాప్తి చెందుతోంది. దేశ రాజధానిలో క్రియాశీల కేసులు ప్రస్తుతం 104 ఉన్నాయి. ఒకే వారంలో దిల్లీలో 99 మందికి కరోనా సోకినట్లు అధికారులు తెలిపారు. మహారాష్ట్రలో 153 కొత్త ఇన్ఫెక్షన్లు నమోదు కాగా, సోమవారం నాటికి 209కు యాక్టివ్ కరోనా కేసులు చేరుకున్నాయి. అలాగే, గుజరాత్ 83, కర్ణాటక 47, ఉత్తరప్రదేశ్ 15, బంగాల్ 12 నమోదయ్యాయి. అంతకుముందు థానెలోని ఛత్రపతి శివాజీ మహరాజ్? కల్వా ఆస్పత్రిలో కరోనాతో చికిత్స పొందుతున్న 21 ఏళ్ల యువకుడు మరణించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.కొత్తగా కరోనా సోకిన వారిని విశ్లేషించగా రెండు కొత్త వేరియంట్లు NB.1.8.1, LF.7ను గుర్తించారు. ఈ రెండు కొత్త వేరియంట్లపై ప్రపంచ ఆరోగ్య సంస్థపై కూడా స్పందించింది. ఈ రెండు కొత్త వేరియంట్లు తమ పరిశీలనలో ఉన్నట్లు పేర్కొంది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది.కరోనా కేసుల పెరుగుదలతో దేశంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అయితే, ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం ఇన్ఫెక్షన్ రేటు తక్కువగా ఉందని, ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం చాలా తక్కువగా ఉంటోందని చెప్పింది. వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఈ క్రమంలోనే శనివారం కొవిడ్ పరిస్థితులపై కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పలు రాష్ట్రాలతో సమీక్ష నిర్వహించారు. ఇందులో కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక ఉన్నట్లు అధికరా వర్గాలు చెప్పాయి.

# కవిత వ్యాఖ్యలపై తొందరపడి స్పందించకండి

## నాయకులకు కేటీఆర్ అంతర్గత సమాచారం



**టీ మీడియా, మే 26, హైదరాబాద్ బ్యూరో :**

ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీ నాయకులెవరూ తొందరపడి స్పందించవద్దని బీఆర్ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ముఖ్య నాయకులకు అంతర్గతంగా సమాచారమిచ్చినట్లుగా తెలిసింది. ఎర్రవల్లిలోని నివాసంలో బీఆర్ఎస్? అధినేత కేసీఆర్తో ఆదివారం కేటీఆర్ భేటీ అయ్యారు. ఇటీవల కేసీఆర్కు కవిత రాసిన లేఖ బయటకు వచ్చిన విషయం విధితమే. దానిపై ఆమె పలు కీలక వ్యాఖ్యలను చేశారు. కేసీఆర్ దేవుడని కానీ, ఆయన చుట్టూ దయ్యాలున్నాయని, బీఆర్ఎస్?లో కోవర్టులను దూరం పెట్టాలని వ్యాఖ్యానించారు. తాజా పరిణామాల నేపథ్యంలో కేసీఆర్, కేటీఆర్ల భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. బీఆర్ఎస్? పార్టీలో అంతర్గత విభేదాలున్నాయంటూ జరుగుతున్న ప్రచారం, విమర్శలపై వారు(కేటీఆర్?,కేసీఆర్?) చర్చించినట్లుగా సమాచారం. కవిత రాసిన లేఖ, అమెరికా పర్యటన నుంచి తిరిగివచ్చిన అనంతరం ఆమె చేసిన వ్యాఖ్యలు తదితర అంశాలు భేటీలో ప్రస్తావనకు వచ్చినట్లుగా తెలిసింది. ఈ తరహా ప్రచారానికి, విమర్శలకు, పార్టీలో వ్యక్తమయ్యే భిన్నాభిప్రాయాలకు తొందరపడి స్పందించాల్సిన అవసరం లేదని, ఈ విషయాలపై ఎక్కువగా చర్చిస్తే పార్టీ నాయకులు, కార్యకర్తల్లో అనవసరమైన గందరగోళం నెలకొనేటువంటి అవకాశాలున్నాయని కేసీఆర్ పేర్కొన్నట్లుగా సమాచారం.

**అంతర్గతంగా చర్చించుకోవాల్సిన అంశాలు**

పార్టీలో అంతర్గతంగా(ఇంటర్నల్?గా) చర్చించుకోవాల్సిన అంశాలు ఇప్పటికే బహిర్గతమయ్యాయని, జరిగిన పరిణామాల పట్ల పార్టీ నాయకులెవరూ బహిరంగ వేదికలపై, టీవీల చర్చల్లో మాట్లాడొద్దని ఆయన సూచించినట్లుగా తెలిసింది. కేసీఆర్తో సమావేశం అనంతరం కేటీఆర్ తనకు సన్నిహితులైన నాయకులతో ఇదే విషయం చెప్పినట్లుగా సమాచారం. సామాజిక మాధ్యమాల్లో కవిత అనుకూలురు చేస్తున్న ప్రచారంపైనా కేసీఆర్, కేటీఆర్లు చర్చించినట్లు తెలిసింది. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై న్యాయనిపుణులతో సంప్రదింపులు హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో గత నెల 27న జరిగిన పార్టీ రజతోత్సవ సభ అనంతరం జాతీయ, రాష్ట్ర స్థాయుల్లో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు, వాటిపై బీఆర్ఎస్? స్పందిస్తున్న తీరుపై కేసీఆర్, కేటీఆర్ల మధ్య చర్చకు వచ్చినట్లుగా సమాచారం.కాళేశ్వరం కమిషన్ నోటీసులపై ఎలా స్పందించాలనే అంశంపైనా భేటీలో చర్చకు వచ్చినట్లుగా తెలిసింది. కమిషన్ను కలిసి నేరుగా సమాధానం ఇవ్వాలా? లేదా రాతపూర్వకంగా ఇవ్వాలా? అసలు ఇవ్వాలా? వద్దా? తదితర అంశాలపై న్యాయనిపుణులతో సంప్రదించిన అనంతరం నిర్ణయం తీసుకోనున్నారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బీఆర్ఎస్? పార్టీ తరఫున చేపట్టాల్సిన కార్యక్రమాలపై కేటీఆర్కు కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది.

**భవిష్యత్ కార్యాచరణ**

రాబోయే రోజుల్లో బీఆర్ఎస్? పార్టీపరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, కార్యాచరణ, జూన్ రెండో వారంలో పార్టీ మెంబర్?షిప్ నమోదు, సంస్థాగత నిర్మాణం, కమిటీల ఏర్పాటు తదితరాలూ చర్చలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. త్వరలో పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి, సభ్యత్వ నమోదుకు సంబంధించి మార్గదర్శకాలను ఇవ్వాలని కేసీఆర్ ఆదేశించినట్లుగా తెలిసింది. డిజిటల్ సభ్యత్వ నమోదుకు ఏర్పాట్లు, అందుకు రూపొందించిన యాప్నకు సంబంధించిన వివరాలపై కేసీఆర్ ఆరా తీసినట్లుగా సమాచారం. పార్టీని బలోపేతం చేయడంపైనే ప్రధానంగా దృష్టి పెట్టాలని, అందుకు అనుగుణంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని బీఆర్ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్కు ఆయన సూచించినట్లు తెలిసింది.

**28న అమెరికాకు కేటీఆర్**

అమెరికాలోని డాలస్లో జూన్ 1 తేదీన జరిగే పార్టీ రజతోత్సవ సభకు హాజరయ్యేందుకు ఈ నెల 28న కేటీఆర్ బయలుదేరి వెళ్లనున్నారు. డాలస్ సభలో ప్రసంగించాల్సిన అంశాలపై ఆ పార్టీ అధినేత? కేసీఆర్తో కేటీఆర్ చర్చించినట్లు సమాచారం. ప్రవాస తెలంగాణవాసులతో జరపాల్సిన భేటీలపై కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లుగా తెలిసింది. జూన్ 2వ తేదీన జరిగే తెలంగాణ ఆవిర్భావ వేడుకలను తెలంగాణ భవన్లో నిర్వహించాలని నిర్ణయించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే బాధ్యతను మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారికి అప్పగించాలని పార్టీ నిర్ణయించినట్లు తెలిసింది.

## రాజ్యసభకు కమల్ హాసన్

డీఎంకే మద్దతుతో పోటీ

3లో..

## ముంబయిలో భారీ వర్షాలు



- 107 ఏళ్ల రికార్డ్ బద్దలు
- 16 రోజుల ముందే నైరుతి రుతుపవనాలు

**టీ మీడియా, మే 26, ఢిల్లీ బ్యూరో :**

అంచనాల కంటే ముందుగా వచ్చిన నైరుతి రుతుపవనాలు పలు రాష్ట్రాల్లో కుంభవృష్టి కురిపిస్తున్నాయి. భారీవర్షాలతో ఆయా చోట్ల జనజీవనం స్తంభించింది. ముంబయిని గంటల వ్యవధిలోనే వరణుడు ముంచెత్తాడు. రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కర్ణాటక, తమిళనాడు, కేరళలో సైతం భారీ వర్షాలు కురుస్తుండగా అధికార యంత్రాంగం అప్రమత్తమై, సహాయక చర్యలు చేపట్టింది. పలు చోట్ల రెడ్ అలర్ట్ జారీ చేశారు.దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో కుండపోతగా వర్షం కురిసింది. ఆదివారం అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేని కుంభవృష్టికి బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ -%దీవీజ% పరిధిలోని చాలా ప్రాంతాల్లో ఈ ఉదయానికి 200 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. దక్షిణ ముంబయిపై వర్షం ప్రభావం తీవ్రంగా ఉంది. రహదారులపైకి వరదనీరు చేరి, చెరువులను తలపిస్తున్నాయి. చాలాచోట్ల లోతట్టు ప్రాంతాలు నీటమునిగి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. వాహన రాకపోకలు, రైలు, విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం కలిగింది. ముంబయి, ఠాణే, రాయగడ్, రత్నగిరి ప్రాంతాలకు భారత వాతావరణ విభాగం-%×వీణ% రెడ్ అలర్ట్

మిగతా 2లో..




## కడప గడపలో మహానాడు

40 వేల మంది ప్రతినిధులతో ప్లీనరీ

ఆఖరి రోజు భారీ బహిరంగ సభ

3లో..

# రాజ్యసభకు కమల్ హాసన్

- డీఎంకే మద్దతుతో పోటీ



**టీ మీడియా,మే 26, చెన్నై :**
మక్కల్ నీతి మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ రాజ్యసభ ఎంపీ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకే, మక్కల్ నీతి మయ్యం పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం కమల్ హాసన్‌కు రాజ్యసభ స్థానాన్ని కేటాయించనున్నట్లు తెలుస్తోంది. అయితే, రాజ్యసభ ఎంపీగా ఎన్నిక కావాలంటే కనీసం 34 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. తమిళనాడు అసెంబ్లీలో డీఎంకే పార్టీకి అద్భుత మెజారిటీ ఉంది. డీఎంకే ఎమ్మెల్యేల మద్దతుతో మక్కల్ నీతి మయ్యం పార్టీ అభ్యర్థి కమల్ హాసన్ రాజ్యసభకు ఎన్నికవడం ఖాయంగా కనిపిస్తోంది.ఇటీవలే మక్కల్ నీతి మయ్యం పార్టీ కార్యనిర్వాహక కమిటీ సమావేశం జరిగింది. డీఎంకే మద్దతుతో రాజ్యసభ ఎన్నికల్లో కమల్ హాసన్ పోటీ చేయడానికి అనుమతించే తీర్మానాన్ని ఈ మీటింగ్‌లో పార్టీ కార్యనిర్వాహకులు ఆమోదించారు. మక్కల్ నీతి మయ్యం పార్టీ తరపున రాజ్యసభ అభ్యర్థిగా కమల్ హాసన్ పోటీపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

### ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన ఈసీ

మరోవైపు తమిళనాడులో ఈ ఏడాది జులై 24 నాటికి ఖాళీ కానున్న 6 రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు నిర్వహిస్తామని సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ప్రకటించింది. నామినేషన్ల దాఖలు ప్రక్రియ జూన్ 2న ప్రారంభమవుతుంది. మొత్తం 6 స్థానాలకుగానూ డీఎంకే కూటమి నాలుగు చోట్ల, అన్నాడీఎంకే కూటమి రెండు చోట్ల అభ్యర్థులను బరిలోకి దింపనున్నాయి. డీఎంకే తరఫున పోటీ చేసే కమల్ హాసన్ సహా మొత్తం నలుగురు అభ్యర్థులూ సులభంగా గెలవగలరు. ఇప్పటికే రాజ్యసభ ఎంపీగా ఉన్న న్యాయవాది విల్సన్‌కు డీఎంకే మరోసారి అవకాశం ఇస్తుందనే అంచనాలు వెలువడుతున్నాయి. విల్సన్‌తో పాటు డీఎంకేకు చెందిన షణ్ముగం, చంద్రశేఖరన్, అబ్దుల్లా, పీఎంకేకు చెందిన అన్బుమణి, ఎండీఎంకేకు చెందిన వైకోల పదవీకాలం జులై 24తో ముగియనుంది. త్వరలోనే మరో ఇద్దరు రాజ్యసభ అభ్యర్థుల పేర్లను డీఎంకే ప్రకటిస్తుందని తెలుస్తోంది.

### అన్నాడీఎంకే బలం అంతంతే

### బీజేపీ మద్దతు కీలకం

అన్నాడీఎంకేకు ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేల బలంతో ఒకే ఒక్క రాజ్యసభ ఎంపీ గెలుస్తుంది. ఒకవేళ మరో అభ్యర్థిని కూడా గెలిపించుకోవాలని అన్నాడీఎంకే భావిస్తే అది బీజేపీ, పీఎంకే ఎమ్మెల్యేల సహకారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. బీజేపీ ప్రస్తుతం అన్నా డీఎంకే పక్షానే ఉంది. దీంతో తప్పకుండా ఇరుపార్టీలు సహకరించుకుంటాయి. మొత్తం మీద తమిళనాడులోని ఆరు రాజ్యసభ స్థానాలకూ ఏకగ్రీవ ఎన్నిక జరిగే అవకాశాలు ఉన్నాయి. ఒకవేళ పోటీ ఉంటే జూన్ 19న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్‌ను నిర్వహిస్తారు. ఇందుకోసం తమిళనాడు అసెంబ్లీలో పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేస్తారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్లను లెక్కించి, వెంటనే ఫలితాన్ని ప్రకటిస్తారు.

# తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు

- రాగల 4 రోజులు భారీ వర్షాలు



**టీ మీడియా, మే 26, హైదరాబాద్ బ్యూరో :**
నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అంచనా వేసిన సమయం కంటే ముందుగానే వచ్చినట్లు తెలిపింది. ఉత్తర తెలంగాణపై ద్రోణి ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్?, వరంగల్?, నిజామాబాద్?, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ఇతర జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలున్నట్లుగా పేర్కొంది.ప్రస్తుతం మహబూబ్?నగర్? వరకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. మంగళవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశముందని వివరించింది. ప్రస్తుతం ఉత్తర తెలంగాణ వరకు కొనసాగుతున్న ద్రోణి కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలున్నాయని పేర్కొంది. సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్?నగర్?, నాగర్?కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు భారీ వర్షాలు కురుసే అవకాశముందని ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. మిగతా జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో, తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడ్తాయని వివరించింది. కాగా గురువారం ఉత్తర తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని, ఆరెంజ్? హెచ్చరికలు జారీ చేసింది.పిడుగుపాట్లతో జాగ్రత్త : రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా ఉదయం పూట అధిక ఉష్ణోగ్రతలు ఉండి, సాయంత్రం అయ్యే సరికి ఒక్కసారిగా వాతావరణం చల్లబడి వర్షాలు కురుస్తున్నాయి. ఇటీవల పలుచోట్ల కురిసిన అకాల వర్షాలకు రైతులకు నష్టం వాటిల్లింది. ఎండబెట్టిన ధాన్యం ఒక్కసారిగా వచ్చిన వర్షంతో తడిచిపోవడంతో అన్నదాతలు వాటిని కాపాడుకునేందుకు నానా తిప్పలు పడ్డారు. టార్పాలిన్లు సరిపడినన్ని లేకపోవడంతో ఇబ్బందిపడ్డారు. ఇటీవల కాలంలో పిడుగుపాటు ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఏదో ఓ చోట పిడుగుపాటుతో ప్రాణాలు కోల్పోతున్నారు. వర్షాలు పడుతున్న సమయంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# సరస్వతీ పుష్కరాలు నన్ను బాధించాయి

- ఎంపీ వంశీకృష్ణ



**టీ మీడియా, మే 26, పెద్దపల్లి :**
సరస్వతీ పుష్కరాలు తనను కొంచెం బాధించాయని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంత్రి సీతక్క, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆదివారం ఆయన సరస్వతీ పుష్కరాల్లో పాల్గొన్నారు. పుణ్యస్నానం ఆచరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, పుష్కర స్నానం చేయడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే పుష్కరాలు తనను కొంచెం బాధించాయన్నారు. తమ హక్కుల కోసం పోరాడిన దళిత సంఘాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. డబ్బు కంటే కులం చాలా విలువైనదని నేర్చుకున్నానని చెప్పారు. కులాన్ని బట్టి ఎవరెలా ప్రవర్తిస్తున్నారో అన్నది తెలుస్తోందన్నారు. రాజ్యాంగం అందరికీ హక్కులు కల్పించిందని గుర్తు చేశారు.సామాజిక మాధ్యమాల్లో వైరల్ : ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలను ప్రారంభించిన సందర్భంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో ఎంపీ ఫొటో లేకపోవడంపై ఆయన వర్గీయులు ప్లకార్డులతో నిరసనలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# మా బంగారం తిరిగి ఎప్పుడిస్తారు

- ఎస్‌బీఐ ముందు ఖాతాదారుల ధర్నా




**టి మీడియా, మే 26,రాయపర్తి :**
వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్ ముందు ఖాతాదారులు ధర్నా చేపట్టారు. జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. దీంతో వరంగల్? - ఖమ్మం హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. తాము తాకట్టుపెట్టిన బంగారం తిరిగి ఇవ్వాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది నవంబర్ 19న రాయపర్తి ఎస్‌బీఐ బ్యాంక్‌లో చోరీ ఘటన చోటు చేసుకుంది. ఖాతాదారులు తాకట్టుపెట్టిన సుమారు 20 కిలోల బంగారం చోరీకి గురైన విషయం తెలిసిందే.

### విసిగిపోయామంటున్న ఖాతాదారులు

తమ బంగారం తిరిగి ఇవ్వాలంటూ కొన్నాళ్లుగా ఖాతాదారులు బ్యాంకు చుట్టూ తిరుగతూనే ఉన్నారు. ఈ విషయంపై రాయపర్తి ఎస్?బీఐ బ్యాంకును వివరణ కోరగా 497 మంది ఖాతాదారులకు పరిహారం చెల్లించాల్సి ఉందని తెలిపింది. తమకు పరిహారం ఇచ్చి తీరాల్సిందేనని ఎస్‌బీఐని ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు. బ్యాంక్ చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయామంటూ ఆక్షేపణ వ్యక్తం చేశారు.

### ఒక్క పైసా చెల్లించలేదు

బ్యాంకులో చోరీ జరిగి 7 నెలలు కావస్తున్న ఇంత వరకు చిల్లి గవ్వ కూడా చెల్లించలేదని బాధితులు తీవ్రమైన ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తాము తాకట్టుపెట్టిన బంగారంలో తులం(10 గ్రాముల)లో 2 గ్రాముల తరుగు తీసి పరిహారం ఇస్తామని, తులానికి రూ.90 వేలు మాత్రమే చెల్లిస్తామని బ్యాంక్ అధికారులు చెబుతున్నారని బాధితులు తెలిపారు. తాము మేకింగ్? ఛార్జెస్?, కేడియంలాంటి తదతర అదనపు ఖర్చులను కలుపుకొని మొత్తం రూ.25 వేల నష్టం వాటిల్లుతుందని చెప్పారు. "మేము తాకట్టుపెట్టిన బంగారంపై తులానికి దాదాపు 2 గ్రాముల తరుగు తీసేసి పరిహారం ఇస్తామంటున్నారు. బ్యాంకు వారు తరుగు తీసేయడంతో మాకు రూ.20 వేల నష్టం జరుగుతోంది. సరే అని కూడా దానికి ఒప్పుకుంటే ప్రస్తుతం బ్యాంకు వారు మా పై అధికారులతో మాట్లాడుతున్నాం అని అంటున్నారు. ఇదంతా చూస్తే కాలయాపన వ్యవహారంలాగా కనిపిస్తోంది" బాధితులు

### 7 నెలలుగా తిప్పించుకుని

ప్రస్తుతం మార్కెట్లో తులం బంగారం ధర రూ. లక్ష ఉంది. దీనివల్ల తులానికి రూ. 20 వేలు నష్టపోతున్నామని బాధితులు వాపోయారు. 7 నెలలుగా బ్యాంకు చుట్టూ తిప్పించుకుంటున్నారని కాళ్లు అరిగేలా తిరుగుతున్న అధికారులు కనికరించడం లేదని బాధితులు ఈటీవీ భారత్?తో చెప్పారు.

### నచ్చజెప్పిన పోలీసులు

ఖరీఫ్ సీజన్ మొదలు కావడంతో పెట్టుబడి కోసం కనీసం చేతిలో డబ్బులు లేకుండా పోయాయని, బ్యాంక్ అధికారుల చుట్టూ పలుమార్లు తిరిగినా పట్టించుకోవడంలేదని ఖాతాదారులు ఆవేదన చెందుతున్నారు. వానాకాలం సమీపించడంతో పంటపొలాల్లో పనులు మొదలవుతున్నాయని తాము ఎలా తిరగాలని ప్రశ్నిస్తున్నారు. ఎలాగైనా తమకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ముందస్తు సమాచారంతో బ్యాంకు వద్దకు చేరుకున్న పోలీసులు బాధితులకు నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు.



# శివన్నామస్మరణతో మార్మోగిన వేములవాడ

**టీ మీడియా, మే 26,వేములవాడ :**
రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడలోని పార్వతి రాజరాజేశ్వరస్వామి క్షేత్రం భక్తులతో కిక్కిరిసింది. సోమవారం కావడంతో రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పలువురు భక్తులు తలనీలాలు సమర్పించారు. కుంకుమ పూజలు, పల్లకీ సేవ, పెద్ద సేవ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు కల్యాణకట్టలో తలనీలాల మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో భక్తులు క్యూలైన్‌లో గంటలు తరబడి నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. కోడె మొక్కుబడి టికెట్ల కోసం భక్తులు దాదాపు 3గంటల పాటు నిలబడి మొక్కులు చెల్లించుకున్నారు.స్వామివారి దర్శనం కోసం మరో రెండు గంటలు నిలబడ్డామని భక్తులు పేర్కొంటున్నారు. సోమవారం సందర్భంగా రాజన్న ఆలయ పరిసరాలు జాతరను తలపించాయి. రాజన్నను దాదాపు 60వేలకుపైగా భక్తులు దర్శించుకున్నారని అధికారులు అంచనా వేశారు. రాజన్నకు సుమారు రూ.28లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వివరించారు.



# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ

**టీ మీడియా, మే 26, వనపర్తి బ్యూరో :**
తెలంగాణ ప్రభుత్వము సర్వే సెటిల్మెంట్ భూమి రికార్డుల శాఖ లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమము సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ శ్రీకృష్ణదేవరాయ పాలిటెక్నిక్ కాలేజ్ యందు నిర్వహించడం జరిగినది. ఇందుకుగాను అడిషనల్ కలెక్టర్ పాల్గొన్ని ఇనాగ్రేషన్ చేసి తగు సూచనలు ఇచ్చి సలహాలు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు కార్యాలయ సిబ్బంది అందరూ హాజరు అయినారు.

# సిపిఎం ఆధ్వర్యంలో సచివాలయంల వద్ద నిరసన

**టీ.మీడియా,మే26,చింతూరు:**
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) చింతూరు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 3 సచివాలయం ల వద్ద ఏజెన్సీ ప్రాంత ఆదివాసి నిరుద్యోగులకు 100% ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీసం సురేష్. పోడియం లక్ష్మణ్. మల్లం సుబ్బమ్మ. మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏజెన్సీ నిరుద్యోగులకు ఆదివాసులకు 2020లో రద్దయిన జీవో నెంబర్ 3 స్థానంలో మేము అధికారం కు వస్తే ఆదివాసులకు 100% ఉద్యోగ ఉపాధి రిజర్వేషన్ కల్పించే విధంగా మా ప్రభుత్వం ద్వారా ఆదివాసులకు న్యాయం చేస్తామని ఆరోజు ఎన్నికల హామీ ఇచ్చి ఉన్నారన్నారు.మెగా డీఎస్సీ ప్రకటనలో ఏజెన్సీ ఉపాధ్యాయ నియామకల్లో ఎస్టీ జనరల్ రిజర్వేషన్ 06 శాతం మాత్రమే అమలు చేయడం. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా 30 ఉపాధ్యాయులు రిజర్వ్ చేయబడినవి. ఎన్నికల సందర్భంగా ఆదివాసులకు ఇచ్చిన 100% ఉద్యోగ రిజర్వేషన్ అమలుపై ఎలాంటి నిర్ణయం చేయకపోవడం ఆదివాసులు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. 100% ఉద్యోగ అవకాశాలు ఎస్టీలకు రిజర్వేషన్ కల్పిస్తూ జీవో ను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సవలం కన్నయ్య. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతివచ్చినా అవే సమస్యలు

- వెనక్కి రాని డబ్బులు




**టి మీడియా, మే 26,హైదరాబాద్ బ్యూరో:**
ఏదేని కారణంతో రిజిస్ట్రేషన్?ను క్యాన్సిల్? చేసుకుంటే లావాదేవీ కోసం చెల్లించిన ఫీజు వెనక్కి రావడం లేదు. ఎవరిని అడగాలో తెలియక భూ యజమానులు నానా అవస్థలు పడుతున్నారు. ధరణి పోర్టల్ ఉన్నప్పుడు ఈ ఇబ్బందులు ఉండగా, ఇప్పుడు భూ భారతి వచ్చాక కూడా అదే పరిస్థితి కొనసాగుతోంది. సాగు భూముల రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, గిఫ్ట్ డీడ్, వారసత్వ బదిలీ (ఓనర్?షిప్? ట్రాన్స్?ఫర్), జీపీఏ తదితర లావాదేవీలు గత నెల వరకు ధరణి పోర్టల్ వేదికగా జరిగేవి. స్లాట్ నమోదు చేసుకున్నాక భూమి కొనవద్దనుకునో, ఆ భూమిపై ఏదైనా వివాదం ఉందని చెప్పో, అప్పుడు కాక మరో సమయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలనో నిర్ణయించుకున్న కొనుగోలుదారు స్లాట్‌ను క్యాన్సిల్ చేసుకునేవారు.

**కాళ్లరిగేలా తిరుగుతున్న యజమానులు :**
కానీ ఆ లావాదేవీ కోసం చెల్లించిన ఫీజు వెనక్కు రాలేదు. ఇందుకు ఖర్చు చేసిన మొత్తం రూ.కోట్లలో ఉంది. వేల మంది రైతన్నలు తిరుగు చెల్లింపుల కోసం ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్వోఆర్-2020 రద్దయింది. దాంతోపాటు గత ప్రభుత్వం తీసుకువచ్చినటువంటి ధరణి పోర్టల్ కూడా రద్దయింది. ఆ స్థానంలో ఆర్వోఆర్-2025 (భూ భారతి చట్టం) అమల్లోకి వచ్చింది. ధరణి పోర్టల్? స్థానంలో భూ- భారతి పోర్టల్?ను తెచ్చారు. అయినప్పటికీ క్యాన్సిల్? చేసుకున్న లావాదేవీలకు సంబంధించి సొమ్ము మాత్రం పాత పద్ధతిలోనే నిలిచిపోతోంది. తిరుగు చెల్లింపులు(రీఫండ్) రావడం లేదు. భూ యజమానులు మండల తహసీల్దార్లు, కలెక్టర్ల చుట్టూ తిరుగుతున్నారు.

**మొదట్లో ప్రయత్నాలు జరిగినా**
2020 నవంబరుకు ముందు స్టాంపులు- రిజిస్ట్రేషన్ల శాఖ (కార్డ్ సాఫ్ట్‌వేర్) ద్వారానే వ్యవసాయ భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరిగేవి. ఆ సమయంలో లావాదేవీలనేవి రద్దు చేసుకుంటే చెల్లించిన సొమ్మును ఖజానా విభాగం ద్వారా తిరిగి చెల్లించేవారు. ఆ తర్వాత వాటిని ధరణి పోర్టల్?కు తాజాగా భూ- భారతి వెబ్?సైట్?కు బదలాయించినప్పటి నుంచే క్యాన్సిల్? అయిన లావాదేవీలకు సంబంధించిన సొమ్ము చెల్లించకపోవడమనే సమస్య కొనసాగుతూ వస్తోంది. కొన్ని జిల్లాల్లో మాత్రం కొంత మొత్తాన్ని జిల్లా కలెక్టర్లు ప్రత్యేక అకౌంట్ల ద్వారా తిరిగి చెల్లించారు. హైదరాబాద్, రంగారెడ్డితోపాటు పలు జిల్లాల్లో కొద్ది కాలం పాటు ఇది జరిగింది. భూ భారతి చట్టం అమల్లోకి వచ్చాక తిరుగు చెల్లింపులు చేసేందుకు మొదట్లో ప్రయత్నాలు జరిగినప్పటికీ దీనిపై దృష్టి సారించే ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం జరిగిందన్న వాదనలున్నాయి. ఇప్పటికైనా తిరుగు చెల్లింపులను (రీఫండ్?) చేయాలని బాధితులు కోరుతున్నారు.

# ఏపీలో నైరుతి రుతుపవనాలు

- ఇక వానలు దుంపతెంచుడే..

**టీ మీడియా, మే 26,అమరావతి:**
ఐఎండీ సూచనల ప్రకారం నైరుతి రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతాల్లోకి సోమవారం(26-05-25) ప్రవేశించాయని, రెండు లేదా మూడు రోజుల్లో ఏపీ అంతటా విస్తరించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని విపత్తుల సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. గత ఏడాది జూన్ 2న తాకగా ఈ సంవత్సరం ముందుగానే వచ్చాయని తెలిపారు. 2023లో జూన్ 11న, 2022లో జూన్ 13న, 2021లో జూన్ 4న, 2020లో జూన్ 4న, 2019లో జూన్ 20న రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించినట్లు వివరించారు.రానున్న 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనున్న నేపథ్యంలో రాష్ట్రంలో మూడు రోజులపాటు చెదురుమదురుగా భారీ వర్షాలతో పాటుగా, కొన్నిచోట్ల 50-60కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు వంటి వాటి దగ్గర నిలబడరాదన్నారు.మంగళవారం(27-05-2025) శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కోనసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.బుధవారం(28-05-2025) శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.సోమవారం సాయంత్రం 5గంటల నాటికి అల్లూరి జిల్లా రాచపనుకులులో 56మిమీ, విజయనగరంలో 42.7మిమీ, మారేడుమిల్లిలో 41.5మిమీ, గంపరైలో34మిమీ, నెల్లిమర్లలో 33మిమీ, అన్నమయ్య జిల్లా ఎంగిలిబండ, కర్నూలు జిల్లా కామవరంలో31.5మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు.

# కడప గడపలో మహానాడు

- 40 వేల మంది ప్రతినిధులతో ప్లీనరీ
- ఆఖరి రోజు భారీ బహిరంగ సభ




**టీ మీడియా, మే 26, కడప బ్యూరో :**
కడప జిల్లా చరిత్రలో తొలిసారి తెలుగుదేశం పార్టీ మహానాడుకు వేదికైంది. రాయలసీమ జిల్లాల నడిబొడ్డున కడప వేదికగా తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణకు సర్వం సిద్ధమైంది . ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా పూర్తయ్యాయి. కడప నగరం మొత్తం పసుపు తోరణాలు, పార్టీ జెండాలు, ఫ్లెక్సీలతో నిండిపోయి, పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. ఈ మహానాడు 40 వేల కు మందికిగా పైగా తెలుగుదేశం ప్రతినిధులు పాల్గొననున్నారు. ఇక రేపటి మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం%॰% కార్యకర్తలకు పెద్దపీట వేయడంతో పాటు పలు చరిత్రాత్మక నిర్ణయాలకు వేదికగా నిలవనుంది. తొలిరోజు 27న పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళిలో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది.అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి జరిగిన నష్టం, ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సంస్థాగత బలోపేతం, యువతకు, మహిళలకు ప్రాధాన్యం వంటి అంశాలపై ప్రధానంగా తీర్మానాలు ఉంటాయని తెలుస్తోంది. ముఖ్యంగా రాయలసీమ అభివృద్ధి, కడప జిల్లాకు సంబంధించిన ఉక్కు పరిశ్రమ ఏర్పాటు వంటి అంశాలపై కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉందని పార్టీ శ్రేణులు ఆశిస్తున్నాయి. గతంలో రాయలసీమ అభివృద్ధికి పాటుపడింది తెలుగుదేశం పార్టీయేనని, ఈసారి ఈ ప్రాంత అభివృద్ధికి పెద్దపీట వేస్తామని నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**ఇదే షెడ్యూల్ ..**
ఇక మహానాడులో భాగంగా మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రతినిధుల నమోదుతో పసుపు పండగ ప్రారంభమవుతుంది. అనంతరం ఫొటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాలు ప్రారంభించనున్నారు. ఉదయం 10.45 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు వేదికపైకి చేరుకుంటారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనంతరం 'మా తెలుగు తల్లికి' గీతాలాపనతో మహానాడు లాంఛనంగా ప్రారంభమవుతుంది. ఆ తర్వాత పార్టీ కోసం పనిచేసి మృతిచెందిన కార్యకర్తలు, నేతలకు సంతాపం తెలియజేస్తారు. తర్వాత ప్రధాన కార్యదర్శి నివేదిక సమర్పిస్తారు. 11.30 గంటలకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్వాగతోపన్యాసం చేస్తారు. కోశాధికారి పార్టీ జమాఖర్చుల నివేదిక సమర్పిస్తారు. 11.50 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభోపన్యాసం చేస్తారు.

**తొలి రోజు చర్చించే అంశాలివే ..**
ఇక తొలి రోజులన టీడీపీ మౌలిక సిద్ధాంతాలపై చర్చించనున్నారు. స్వర్ణాంధ్ర సాధన, పార్టీ నిర్వహణ, మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ రూపొందించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియమావళిలో సవరణలపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. మండల స్థాయిలో మూడు విడతలు ఒకే పదవి చేసిన వారిని అంతకన్నా పెద్ద పదవికి పంపాలన్న నిర్ణయంతో పాటు పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. భోజన విరామం తర్వాత ఆరు సూత్రాల్లో మొదటిదైన 'కార్యకర్తే అధినేత' , రెండోదైన 'యువగళం'లో అంశంపై చర్చ జరుగుతుంది. మై టీడీపీ యాప్‌తో పాటు కార్యకర్తల సంక్షేమం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా చర్చిస్తారు. సాయంత్రం ఆరు సూత్రాల్లో రెండోదైన యువగళం అంశంపై చర్చ ఉంటుంది. ఇందులో భాగంగా యువత సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ- వెనుకబడిన ప్రాంతాలపై శ్రద్ధ, ప్రజా పాలనలో సాంకేతిక విజ్ఞానం-వాట్సప్ గవర్నెన్స్ చర్చలు జరగనున్నాయి.

**రెండోరోజు కార్యక్రమాలు**
రెండో రోజు బుధవారం ప్రతినిధుల సభతో పాటు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళి అర్పించనున్నారు. అనంతరం ఆరు సూత్రాల్లో మూడోదైన 'తెలుగుజాతి- విశ్వఖ్యాతి', నాలుగోదైన 'స్త్రీ శక్తి', ఐదో అంశం 'సామాజిక న్యాయం %-% పేదల ప్రగతి', చివరిదైన 'అన్నదాతకు అండ'గాపై చర్చించి, తీర్మానాలు చేస్తారు. సాయంత్రం 5.30కు పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక, ప్రమాణ స్వీకారం, అధ్యక్షుడి ప్రసంగం ఉంటాయి.

**మూడో రోజు భారీ బహిరంగ సభ**
మహానాడులో మూడోరోజు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు తెలుగుదేశం కసరత్తు చేస్తోంది. 27, 28 తేదీల్లో ప్రతినిధుల సభ, వివిధ తీర్మానాలపై చర్చ, ఆమోదం తెలపనుండగా 29న బహిరంగ సభ మాత్రమే జరగనుంది. మూడో రోజు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు 5 లక్షలమందితో భారీ బహిరంగసభ నిర్వహిస్తారు. .

**భారీగా ఏర్పాట్లు :** మహానాడు వేదిక దాదాపు పూర్తయింది. సువిశాల మైదానంలో తొలి రెండురోజులు ప్రతినిధుల సభ, చివరిరోజు బహిరంగ సభ, భోజనశాల, ముఖ్యమంత్రి సభ, ఆయన క్యాంపు కార్యాలయం ఇలా అన్నింటినీ సిద్ధం చేశారు. ప్రతినిధుల సభా వేదికపై దాదాపు 450 మంది కూర్చోనే విధంగా 164 అడుగుల వెడల్పున, 510 అడుగుల పొడవుతో నిర్మించారు. కింద 25వేల మంది కూర్చుని చర్చించేలా ఏర్పాట్లు చేశారు. ఇక ఏకకాలంలో 10 వేలకు మందికి పైగా భోజనాలు చేసేందుకు వీలుగా అతి పెద్ద డైనింగ్ హాలు ను ఏర్పాటు చేశారు.